క్లుప్తంగా

బడుగు బలహీన వర్గాల బతుకులు మారలేదు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది కాలంలో బడుగు బలహీన వర్గాల బతుకులు మారలేదని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా తమ బాధలు చెప్పుకునే అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన అనేక హామీలను సీఎం విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెరుగు సరేష్, కోలా కరుణాకర్, శ్యామ్, లింగస్వామి, విక్రమ్, రవి, మనోజ్ పాల్గొన్నారు.

నీతి కథలతో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపు



బాలల మాసపత్రికను ఆవిష్కరిస్తున్న డీఈఓ అశోక్, తదితరులు

సూర్యాపేటటౌన్ : నీతి కథలతో విద్యార్థుల్లో భాషా వికాసం, నైతిక విలువలు, విజ్ఞానం పెంపొందుతాయని డీఈఓ అశోక్ అన్నారు. శుక్రవారం డీఈఓ కార్యాలయంలో మొలక బాలల మాస పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. మొలక సంచికలో నీతి కథలు, పురాణాలు, ఇతిహాసాలు, దేశభక్తి కథలు, పిల్లల విజయాల గురించి విశదీకరించారని తెలిపారు. వీటిని వివిధ పాఠశాలలకు అందజేయడం అభినందనీయమన్నారు. నిత్య సాహిత్యాభిలాషి డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 30 ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలకు మొలక బాలల పత్రిక అందించేందుకు సంవత్సర కాలం చందా చెల్లించడానికి తమ కుటుంబ సభ్యులు ముందుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సెక్టోరియల్ దేవరశెట్టి జనార్దన్, శ్రవణ్‌కుమార్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ రామలింగారెడ్డి, పల్లి వీరారెడ్డి, మొలక న్యూస్ కోఆర్డినేటర్ శ్రీధర్ పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా

సూర్యాపేట : బీజేపీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ట్రస్మా పట్టణ అధ్యక్షుడు, జైగౌడ ఉద్యమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శేషగాని నరేష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు 2018లో బీజేపీలో చేరానని అప్పటి నుంచి అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నట్లు తెలిపారు. ఇప్పుడు సొంత పనులతో పార్టీ అభివృద్ధికి ఇచ్చే సమయం లేనందున రాజీనామా చేసినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం

ఆత్మకూర్ (ఎస్) : ప్రత్యేక రాష్ట్రంలో ఏ ఒక్క హామీ నెరవేరలేదని, సూర్యాపేటలో ఈ నెల 20వ తేదీన జరిగే ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని యువజన సమితి మండల అధ్యక్షుడు గడ్డం యాకుబ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. అమరవీరుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని విమర్శించారు.

కేసీఆర్ కుటుంబంలోనే ఉద్యోగాలు



17వ వార్డులో డిక్లరేషన్‌ను వివరిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి, తదితరులు

భానుపురి : నేడు రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతుంటే కేసీఆర్ కుటుంబంలో మాత్రం రాజకీయ ఉద్యోగాలు పెరిగిపోతున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 17వ వార్డు చింతలచెరువులో ఐతగాని సైదులు, రేగట్టి సైదులు ఆధ్వర్యంలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యావసరాల ధరలు మండి పడుతున్నాయని అన్నారు.

కాంగ్రెస్ బలోపేతం అవుతుందనే..

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుంటే జీర్ణించుకోలేక భద్రతను తగ్గించారని రమేష్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పర్యటనను ప్రజలు, పార్టీ కార్యకర్తలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీను, నేరేళ్ల మధు, నామా ప్రవీణ్, స్వామినాయుడు, వల్దాసు దేవేందర్, పిల్లల రమేష్‌నాయుడు, కృష్ణ, సైదిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

నాగారం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇటీవల ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికైన జి.శోభారాణిని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సమాచార హక్కు జిల్లా కార్యదర్శి వేముల రామ్మూర్తి, నియోజకవర్గ కార్యదర్శి చిత్తలూరు యాదగిరి, మండల అధ్యక్షుడు చిగుళ్ల ప్రశాంత్, మండల కార్యదర్శి బొమ్మగాని యాదగిరి, మండల ఉపాధ్యక్షుడు గంగయ్య పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యానికి పోరాడిన వ్యక్తి పాపన్న



సూర్యాపేట : పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి



భానుపురి: పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మద్దిరాలలో నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సర్వాయి పాపన్న అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి మంత్రి జగదీష్ రెడ్డి నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పోలీస్ అధికారుల సంఘం నేత రామచంద్రం గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బైరు వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

బహుజన వీరుడు పాపన్న గౌడ్

భానుపురి : నాటి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకోవడం ద్వారా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొదటి బహుజన వీరుడిగా నిలిచాడని సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు రాపర్తి పెద్ద శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పీఎస్‌ఆర్ సెంటర్‌లోని గీత పారిశ్రామిక భవనంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట కల్లుగీత సహకార సంఘం ఉపాధ్యక్షుడు ఎలుగురి గోవింద్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి కక్కిరిని సత్యనారాయణ, డైరెక్టర్లు పోలిశెట్టి వెంకన్న, బొమ్మగాని చినమారయ్య, జనార్దన్, ఎలుగురి లక్ష్మమ్మ, కప్పల శశిరేఖ, నాగయ్య గౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అంబటి మహేష్, నాతి వీరమల్లు, గౌడిశాల శ్రీనివాస్, మల్కాపురం శ్రీకాంత్, పుల్లయ్య, జి.వెంకన్న, సురేష్, టి.లింగయ్య, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

పాపన్న ఆశయ సాధనకు కృషిచేయాలి

చివ్వెంల : మండల కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శిగ జానయ్య, పట్టణ అధ్యక్షుడు శిగ వెంకన్న, శిగ సైదులు, శిగ నర్సయ్య, శిగ వీరన్న, శిగ సైదులు, గుణగంటి సుధాకర్, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి అర్వపల్లిలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈదురు వీరపాపయ్య, నారబోయిన వెంకట్‌యాదవ్, దాసరి శ్రీను, మొల్కపురి శ్రీకాంత్, మచ్చ నర్సయ్య, చెరుకుపల్లి లక్ష్మణ్, శతకోటి కోటేశ్వర్లు, పి.సురేందర్, ఆంజనేయులు, లింగంపల్లి విజయ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రపంచ తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం నాయకుడు గుండగాని రాములుగౌడ్ అన్నారు. సర్దార్ పాపన్న జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గోపగాని రమేష్, పులుసు యాదగిరిగౌడ్, తునికి సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, వెంకన్న, సంతోష్, బత్తుల జలేందర్, గుండగాని దుర్గయ్య పాల్గొన్నారు.

నాగారం : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు పొదిల రమేష్‌గౌడ్ అన్నారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు నాతి వీరమల్లుగౌడ్, కేశగాని అంజయ్యగౌడ్, మొగలగాని అనిల్, చిత్తలూరి వెంకన్న పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలని సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి వెంకన్నగౌడ్ అన్నారు. శుక్రవారం అనంతారం, లింగాల గ్రామాల్లో నిర్వహించిన పాపన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, పుట్ట కాటయ్య, బోడ లింగయ్య, వెంకన్న, పుట్ట సతీష్, చవగాని రాములు, మామిడి శోభన్, మామిడి సైదులు, కుక్కడపు రాముడు, అంజయ్య, కారింగుల రాజు, వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గుణగంటి భిక్షం, జిల్లా కార్యదర్శి జలగం మల్లేష్, ఉపాధ్యక్షుడు దంతూరి సోమన్న, బట్టిపెల్లి వెంకటరాములు, గిలకత్తుల ఎల్లయ్య, భిక్షం, బుడగ వెంకన్న, గుండ్ల మల్లయ్య, గుణగంటి శ్రీను, లక్ష్మయ్య, పొన్నం శ్రీను, గుండ్ల లింగయ్య, యల్లాగౌడ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మద్దిరాల : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు కన్న వీరన్నగౌడ్, గౌడ సంఘం మండల నాయకులు ఆకుల ఉప్పలయ్యగౌడ్, మద్దెల భిక్షపతి, మోడెం వెంకన్న, గుండ్ల నాగయ్య, తాళ్లపెల్లి యాదగిరి, చామకూరి లింగయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : సర్దార్ సర్వాయి పాపన్న చేసిన సేవలు చిరస్మరణీయమని గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పాపన్న జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి నారాయణ, తొట్ల ప్రభాకర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, రేసు రామన్న, తాడూరి సైదులు, మల్లయ్య పాల్గొన్నారు.



తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లిలో..



ఆత్మకూరులో..



పెన్‌పహాడ్ : అనంతారంలో..



నూతనకల్‌లో..



నాగారంలో..



చివ్వెంలలో..



తుంగతుర్తిలో..

బీమా చెక్కు అందజేత

సూర్యాపేట : ఆంధ్రప్రదేశ్ గ్రామీణవికాస్ బ్యాంక్ తాళ్లగడ్డ బ్రాంచ్‌లో ఖాతాదారులుగా ఉండి ఇటీవల చెట్టు మీద పడి మృతిచెందిన కొల్లూరు మంజుల కుటుంబ సభ్యులకు బ్రాంచ్ ప్రతినిధులు శుక్రవారం రూ.20 లక్షల ప్రమాదబీమా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ నల్లగొండ రీజియన్ నోడల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ మాధురి, శ్రీహరి, సురేష్ పాల్గొన్నారు.

నాగారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా సైదులు

నాగారం : కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా శాంతినగర్ గ్రామానికి చెందిన షేక్.సైదులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ సూర్యాపేటలో ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.వలీ, ఎస్‌కె. హుస్సేన్, అక్బర్, నాగుల్‌మీరా, బషీర్, గద్దల రాజు, ఉమర్, బన్నీ, షరీఫ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వ నమోదు

పెన్‌పహాడ్ : ప్రమోషన్స్, బదిలీలు చేపట్టి, మధ్యంతర భృతిని ప్రకటించాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు సంద్యాల వినోద్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అనాజీపురం ఆదర్శ పాఠశాల, అనాజీపురం, పెన్‌పహాడ్, అనంతారం, గాజులమల్కాపురం, లింగాల జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీల్లో ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సంఘం సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లా శ్రీనివాసులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అల్లాడి సత్యనారాయణగౌడ్, అననాబాద చంద్రశేఖర్, రాచూరి కృష్ణయ్య, అక్కినేపల్లి నాగమణి, యుగేందర్, సుదర్శన్, లింగయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వ పాఠశాల్లో సర్వీస్ పర్సన్స్‌ను వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కందగట్ల, నెమ్మికల్, గట్టికల్, ఏపీకే తండా, పాతర్లపహాడ్, ఇస్తాళపురం, ముక్కుడుదేవులపల్లి, రామన్నగూడెం పాఠశాలల్లో సంఘం సభ్యత్వాల నమోదును చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి వెంకటయ్య, కరుణాకర్ రెడ్డి, చిలక రమేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు షేక్ ఉమర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రావులపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు, రాష్ట్ర మహాసభల సన్నాహక కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు నవీన్‌ప్రసాద్, బండవత్ మంగు, లక్ష్మణ్, విజయ్‌కుమార్, భిక్షం, రఘుపతి, రఘు, మధుసూదన్ పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి



సూర్యాపేట : ఉద్యోగ నియామకపత్రాలు అందజేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట : మంత్రికి పద్యమాలను బహూకరిస్తున్న నాయకులు

సూర్యాపేట : బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. వివిధ శాఖల్లో కారుణ్య నియామకాలు పొందిన వారికి శుక్రవారం సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వెంకట్రావ్‌తో కలిసి ఉత్తర్వులు అందజేసి మాట్లాడారు. ఉద్యోగం జవాబుదారీ తనాన్ని పెంచుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే లక్షా నలభై వేల ఉద్యోగాలు ఇచ్చామని, త్వరలో మరో 90వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నియామకాలు ఆపాలని కొందరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా సీఎం సంకల్పం ముందు నిలబడలేదని, యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రాజెక్టుల విషయంలో కూడా ఎన్నో ఇబ్బందులను అధిగమించి అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తూ పంట సాగులో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపామని పేర్కొన్నారు. కాగా.. జిల్లాలోని పౌర సరఫరాల శాఖలో ముగ్గురు, కోశాధికారి కార్యాలయంలో ఇద్దరు, మిషన్ భగీరథలో ముగ్గురు, సహకార శాఖలో ఐదుగురు, ఇరిగేషన్‌లో ఐదుగురు, విద్యాశాఖలో నలుగురు, పశుసంవర్ధక శాఖలో ఐదుగురు, పంచాయతీరాజ్‌లో నలుగురు, రెవెన్యూ శాఖలో ఐదుగురు మొత్తం 38 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నీటి పారుదల చీఫ్ ఇంజనీర్ రమేశ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డీటీఓ రవికుమార్, పశు సంవర్ధకశాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేత

సూర్యాపేట : పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రితో ప్రకటింపజేయాలని కోరుతూ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. అలాగే మంత్రిపై వల్లాల అచ్చయ్య, పరంధాంయాదవ్ తయారు చేసిన పద్యమాలను వినిపించారు. కార్యక్రమంలో గోపాల కృష్ణ యాదవ్, బాలరాజు యాదవ్, అల్లి వేణు యాదవ్, మామిడి దుర్గాప్రసాద్ యాదవ్, అంబర్ల సత్యనారాయణ యాదవ్, గజ్జి అజయ్ కుమార్, వల్లాల వంశీకృష్ణ యాదవ్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మంత్రి జగదీష్ రెడ్డి

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక..

చివ్వెంల : బంగారు తెలంగాణ బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి గుంపుల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ తక్కెలపల్లి రవీందర్‌రావు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఎమ్మెల్యే అండ



బొల్లంపల్లిలో రామలింగయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అర్వపల్లి : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అండగా నిలుస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. పర్సాయపల్లిలో ఇటీవల పొలం దున్నుతూ ట్రాక్టర్ బోల్తాపడిన ప్రమాదంలో రైతు మిడతపల్లి మల్లయ్య, బొల్లంపల్లికి చెందిన డ్రైవర్ పసుల రామలింగయ్య మరణించారు. దీంతో బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున పంపించగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు పందిరి యుగంధర్, సర్పంచ్‌లు పుప్పాల శేఖర్, దానం యాదగిరిసుజాత, ఎంపీటీసీ రాచకొండ గీతాసురేష్, కొప్పుల భరత్‌రెడ్డి, గోసుల విజయ్, మిర్యాల వెంకన్న, తోట నర్సయ్య, తొట్టె లింగయ్య, లక్ష్మీనర్సయ్య, రంగయ్య, లింగయ్య, సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.

వైద్యానికి రూ.3లక్షలు ఎల్‌ఓసీ

లోయపల్లికి చెందిన మరికంటి నాగయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. ఆయన వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు అవుతుండటంతో స్థానిక నాయకులతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సీఎం సహాయ నిధి ద్వారా రూ. 3లక్షలు ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఈ ఎల్‌ఓసీ మంజూరు కాపీని శుక్రవారం బాధితుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గాదరి వెంకన్న పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ : సూర్యాపేటలో ఈ నెల 20న జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని నకిరేకల్, భువనగిరి ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మాచారం, నూర్జహాన్‌పేట, చినసీతారాంతండా, న్యూబంజారాహిల్స్ తండా, చెట్లముకుందాపురం, అనంతారం, దోసపహాడ్, దూపహాడ్, అనాజీపురం గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మామిడి అంజయ్య, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, కొండమీది గోవిందరావు, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొల్లక సైదమ్మబొబ్బయ్య, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, లక్ష్మణ్, భిక్షం, దొంగరి సుధాకర్, నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ రేవతి, జానకమ్మ, వాంకుడోతు జ్యోతి పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : మాచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



పెన్‌పహాడ్ : అనంతారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : సూర్యాపేటలో ఈ నెల 20న నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు మండల ప్రజలకు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

చివ్వెంల : సూర్యాపేట పట్టణంలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారిబాబు నాయక్, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈ నెల 20న సూర్యాపేటలో జరిగే సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు బంధు సమితి జిల్లా కోర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు.

శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సూర్యాపేటలో ఈ నెల 20న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు యాకు నాయక్, శారదామాన్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు కటకం వెంకటేశ్వర్లు, రమేష్, ముత్యాల వెంకటేశ్వర్లు, పులుసు వెంకటనారాయణ, బత్తుల జలందర్, గునగంటి సంతోష్, తడకమల్ల రవికుమార్, కటకం సూరయ్య, వీరబోయిన రాములు, మద్దెల వీరయ్య, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో మాట్లాడుతున్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చివ్వెంల : భీమ్లాతండాలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆస్పత్రిలో శిశువు మృతి.. బంధువుల ఆందోళన



ఆందోళన చేస్తున్న శిశువు బంధువులు

సూర్యాపేట క్రైం : వైద్యుడి నిర్లక్ష్యంతో శిశువు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని ఓ పిల్లల హాస్పిటల్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని కుడకుడకు చెందిన బూర ఉపేందర్–శోభ కుమారుడికి ఇటీవల టీకా వేయించారు. దీంతో అతడికి జ్వరం రావడంతో జిల్లా కేంద్రంలోని బేబీకేర్ సెంటర్‌కు తీసుకెళ్లారు. అక్కడ బాబును పరిశీలించిన డాక్టర్ పరీక్షలు చేయాలని సిబ్బందికి చెప్పి వెళ్లిపోయారు. దీంతో సిబ్బంది బాబుకు రక్తపరీక్ష కోసం రక్తం తీసేందుకు ప్రయత్నించగా నరాలు దొరకలేదు. ఈ క్రమంలో పదే పదే చేతికి ఇంజక్షన్ చేయడంతో రక్తం గడ్డకట్టి శిశువు అపస్మారక స్థితికి వెళ్లింది. దీంతో శిశువు తల్లి డాక్టర్‌ను సంప్రదించగా పరీక్షించిన డాక్టర్ బాబుకి సీరియస్‌గా ఉందని హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అయితే అంబులెన్స్ వచ్చే సమయానికి శిశువు మృతి చెందాడు. తమ బాబు మృతికి కారణం డాక్టర్ నిర్లక్ష్యమే అని శిశువు తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనను విరమింపజేశారు.

దరఖాస్తుల సర్వే పరిశీలన

అర్వపల్లి : గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సర్వేను మండల అధికారులు టీంలుగా ఏర్పడి పరిశీలిస్తున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో 1,667 దరఖాస్తులు రాగా దరఖాస్తుదారుల ఇళ్లకు పంచాయతీ కార్యదర్శులు వెళ్లి ఇంటింటి సర్వే చేస్తున్నారు. ఈ సర్వేను శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసులు, నాయబ్ తహసీల్దార్ కంఠ్లమయ్య, ఎంపీఓ సందీప్‌కుమార్, ఆర్‌ఐ కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్ జలేందర్‌రావు పరిశీలించారు.

ఓపెన్ టెన్త్ పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌కు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఉమ్మడి నల్లగొండ ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ జగదీశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెగ్యులర్‌గా పాఠశాలకు, కళాశాలకు వెళ్లి చదువుకోలేని వారికి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. వివరాలకు 9059461416ను సంప్రదించాలని పాఠశాల హెచ్‌ఎం డి.శంకర్ సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, అన్నపూర్ణ చారి, దుర్గాప్రసాద్ రెడ్డి, శిరీష, యాదమ్మ, మల్లీశ్వరి, గీత, రఘు, అనిత, సీవీ పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్‌కు నివాళి

పెన్‌పహాడ్ : భక్తాళాపురం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తొగరు గోవర్ధన్(58) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం అతడి మృతదేహాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు.